# "నాన్నకిష్టంలేదు!"

"నిన్ను ఇంటికి దిగబెట్టాలేమిటి?" అడిగాడు సూర్యం కాంతాన్ని.

"అక్కర్లేదేమిటి మరి?" అంది కాంతం.

"ఇదేం బాగులేదు! నీతోటి తిరగడమైనా మానుకోవాలిగాని. మీ యిలు ఆ కొసనీ మా యిల్లు ఈ కొసనీ. ఫ్రీ యూనివర్సిటీ చదువుతున్నావ్; పద్దెనిమిదేళ్ళు వెళ్ళేయంటావు, మైనారిటీ వెళ్ళి ఓటింగు హక్కువొచ్చేటట్టున్నా సినిమానించి ఒక్కర్తెవి ఇంటికి వెళ్ళలేవుట. నిన్నుచూసి అభ్యుదయ స్త్రీ లోకం సిగ్గుపడుతుంది." అన్నాడు సూర్యం.

"ఫరవాలేదు అభ్యుదయ స్త్రీలోకంలో అందరూ ఆడివాళ్ళేగా! సిగ్గుపడినంతమాత్రాన్ని అడదానికి పోయిందేమీ లేదు పద"

"అయితే దిగబెట్టక తప్పదంటావు?"

"ఆహా! తప్పదు."

"ఇది ఘోరం. నిన్నిప్పుడు గాంధీనగరం దిగబెట్టి నేను అక్కణ్ణించి జగన్నాథపురం వెళ్ళేసరికి పన్నెండూ అవుతుంది. అప్పు

వెళ్ళి ఆ కేరేజీ పొట్లకులు తిన్నా? అసహాయంగా నీకొంచెం కూడా జాలి లేదేమి?'

'పోనీ నా యింటికొచ్చి భోంచేసి వెళ్ళు. నాయన్నవా రెవరు?'

'నీ ఐడియా లన్నిట్లాగే యిదీ అన్యాయంగా వుంది. నీతో యింట్లో తిని వెళ్ళి, నా కేరేజీలో అన్నం అవతల పారెయ్యనా? ఎందుకొచ్చిన సలహాలు పోనిద్దూ.'

'పోనీ పారేయడం యిష్టం లేకపోతే మళ్ళీ కడుపునిండా తిందూ!'

'అక్కర్లేదు. రేపట్నుంచీ నీతో సినిమాలు మానుకుంటాను. నన్ను ఇవాళికి క్షమించి నువ్వు రిక్షా ఎక్కు. నే నిలా పోతాను. ఇంతట్లో నీ కేమీ మానభంగమై పోదులే—'

'అంతేలే—సినిమా ఎంజాయ్ చెయ్యడానికి నేను నీక్కావాలి. ఇంటికి దిగబెట్టడానికి మట్టుకు నాకు నువ్వక్కర్లేదు. ఆహా! నీ మొగజాతి గుణం చూపించావులే.'

'ప్లీజ్! నా కష్టకాలం తిని విషయంలో ఎందుకలా నిష్ఠూరంగా మాట్లాడతావ్? చెప్పినట్టు విను. రేపు మళ్ళా కలుస్తాగా!'

చివరికి కాంతానికి రిక్షా వాణ్ణీ, రిక్షావాడికి డబ్బులిచ్చి వొప్పచెప్పి సూర్యం ఇంటి ముఖం పట్టాడు.

అతనికి ఆశ్చర్యం వేసింది.

కాంత మెవరు తనెవరు?'

• • •

కాంత మెవరో తనకింకా పూర్తిగా తెలియదు.

తను మోటారు ట్రాన్స్పోర్టు కంపెనీలో గుమాస్తా, అయిదు నెల్లకిందటే యీ వూరొచ్చాడు. హొటల్లో తింటూ లాడ్జిలో వుంటున్నాడు.

మూణ్ణెల్ల క్రితం ఒక బట్టతలాయన పార్శిలాఫీసుకి వొచ్చి ఏదో సామాన్లు రాజమండ్రీ పంపిస్తూ ఫారం నింపబోగా, తను అతని ప్రశ్నలకి సమాధానాలుకూడా చెప్పకుండా తనవేపే చూస్తూ కూలబడిపోయాడు. ఉండుండి, 'అబ్బాయీ, నీ పేరు రామసూర్యనారాయణ కాదూ?' అన్నాడాయన. సూర్యం తుపీమని కలం కేబిలుకేసి కొట్టాడు. కొత్తవాడనైనా లక్ష్యపెట్టక "ఎవడండీ చెప్పేడు మీకూ?" అన్నాడు. తనకా పేరంటే వొళ్ళు మండి యూనివర్సిటీకి డబ్బుకూడాకట్టి సూర్యమ్ అని మార్చుకుంటే ఇంకా ఈయనెవడో రామ సూర్యనారాయణా బుచ్చిసుందర సుబ్బరామయ్యా అని పిలుస్తాడేమిటి?

ఆయన వూరుకోలేదు. "ఎవడో చెప్పేదేమిటి? నీ అడ్డబుర్రే సాక్ష్యం. పేరంటే సూర్యం అని మార్చుకోమిండొచ్చుగాని అడ్డబుర్ర గుండ్రంగా చెయ్యలేవు గదుటోయ్ నువ్వు! లాయరు వెంకట్నారాయణగారి కొడుకువికాదూ." అంటూ ఆయన సగంసేపు నవ్వేసి, సగంసేపు చెప్పేసి, కొసకి మీదీ మాదీ ఒక వూరే అన్నాడు.

ఆ కథ సూర్యానికి తెలీదు. ఎందుకంటే సూర్యం వాళ్ళ నాన్న, 'లా' అయిపోగానే విశాఖపట్నం వెళ్ళిపోయేడు ఏకంగాను.

"కాని నాకు మీ అన్నదమ్ములిద్దరూ గుర్తే. మీ నాన్నగారుండేటప్పుడు—అంటే సరిగా అయిదేళ్ళ కిందట నేను విశాఖపట్నంలో మీ యింటికొచ్చి పదిహేనురోజులున్నాను."

పెట్టి వేశాడు గా బోలు. కేసు గెల్చిందో లేదో, నాన్నగారింతే. నేను గెల్చినా గెలవక పోయినా, క్లయింటు ఫీజిచ్చినా ఇవ్వక పోయినా, క్లయింటు బ్రాహ్మడైతే చాలు, ఇంట్లో పెట్టి మేపేనాడు.

అందుకే ఆయన గోదావరిజిల్లాలో మాగాణికూడా అమ్మేసి పారి పోయినాడు.

'వస్తూవుండు. మా యిల్లు గాంధీనగరంలో. మీరూ మేమూ కావలసినవాళ్ళం. ఇప్పుడంతే లేదు గానీ మీ నాన్నగారుండే టప్పుడు మనకి రాకపోకలుండేవి' అంటూ ఆ బట్టతలాయన తన ఇంటి ఆనవాళ్ళు చెప్పి వెళ్ళాడు.

ఆ బట్టతలాయన కూతురే కాంతం.

పద్దెనిమిదేళ్ళుంటుందిగాని, అది మనస్సుకైవుంటుంది. నాకు మాత్రం కనిసం యిరవైయేళ్ళది.

తను సుబ్బారావుకోసం గాంధీనగరంలో వీళ్ళింటి పక్క వీధి వేపు వెళ్ళడం, ఆవేళ ఆయన వీధిగుమ్మంలో నిలబడి మళ్ళీ అరికాలు మంటు నెత్తికెక్కేటట్టుగా 'అబ్బాయ్ రామసూర్యనారాయణా' అంటూ జారిపోయే గూడకట్టు సవరించుకుంటూ గుమ్మం దిగి రోడ్డుమీదికి రావడమూ—సూర్యానికి బాగా జ్ఞాపకం. ఇంకా చాలా రోజులు జ్ఞాపకం ఉంటాయి కూడానూ.

వాళ్ళావిడనీ కొడుకులిద్దర్నీ కూతుళ్ళిద్దర్నీ చూశాడు సూర్యం. రామ సూర్నారాయణ్ణి వాళ్ళందరూ చూశారు. ఈ రామ సూర్నారాయణ అన్న పిలుపు ఆవేళ వాళ్ళిచ్చిన కాఫీలో తీపికన్నా మొహం మొత్తింది. దాంతో పదిరోజులపాటు అటువెళ్ళడమే మానేసి సుబ్బారావునికూడా కలవలేదు.

ఆ పదిరోజుల తరవాతనూ;

'యేమండోయ్, రామసూ...'

అనగా అంతుక, నడిబజార్లో; పెద్దివాళ్ళ్యములో! ఎవరైనా చెదుసుకొంటారు. వాళ్లో తప్పేంలేదు.

పాపం, 'రామ సూర్యనారాయణ' అన్నాడు. సైకిలు దిగాడు.

అబ్బబ్బ. ఈ రోజుల్లో ఆడపిల్లలు ఎంత ధైర్యస్తులు! అను కున్నాడు. వెనక్కి తిరిగిచూస్తే—అదుగో ఆ పిల్ల బట్టలలాయో లేదూ, ఆయన కూతుర్లాగుంది పేరేమిటి చెప్పారుంది, అవు, కాంతం. కాదు; గట్టిగా 'ఏమమ్మా వెంకటలక్ష్మి సూర్యకాంతం కి' అనా లనిపించింది: చెప్పొద్దూ! ...

ఇంటికి వెళ్లేటగా నాదలుండగాను.

ఉంటేగాదు. వాళ్ళ కాన్నిటివులా, ఆయన చేసేపనికి అర్థం ఉన్నట్టు కనిపించదు. మొన్న పదిరోజుల కిందట హఠాత్తుగా పట్టుకుని లోపలికి తీసుకుపోయి ఓ టిఫిను కాఫీ ఇప్పిస్తుంటేగాని విడిచి పెట్టలేదు. కాగా, ఇప్పుడు కాంతం తీసుకు వెళ్ళాక కాసేపు మాటా డేసి పంపేస్తే పోయేదానికి మళ్ళీ పాపం పెళ్ళాన్ని శ్రమపెట్టాడు కాఫీ పట్టుమని. కొడుకు చేతికి డబ్బులిచ్చి హోటలుకి పంపబోతూ ఉంటే సూర్యమే అడ్డుపడ్డాడు.

కాంతం విడిచిపెడితే బాగానే ఉన్ను. అతను చిన్నగా ఆ మాటా ఈ మాటా మాటాడుతూ బజారుకని వొచ్చి, జగన్నాథ పురమూ వొచ్చేసి, తన లాడ్జిచూసి, పెదవి విరిచి "అబ్బే. లాభం లేదు. మా యింటి కొచ్చెయ్. ఓ గది ఖాళీచేసిస్తా, ఆఫీసుకి దగ్గర" అన్నాడు.

భయపడ్డంతా అయింది!

● ● ●

అయితే ఆ మధ్య,

సుబ్బారావు సినిమాలో కనబడి, "ఏంరోయ్, రావణం చూసేశావ్?" అనడిగాడు.

"ఛ్ఛే ఏం చూదుతా."

"నాకు తెలుసురా నిన్నా లచ్చయ్య బాగా పట్టినట్టున్నాడే!"

"ఏ లచ్చయ్యరా?"

"అదే—మా వీధిలో—"

అర్థమైంది!

"ఛ్ఛే, ఏది ఇంకా—"

అంతే సుమండీ! అక్షరాల ఈ నాలుగు ముక్కలే—

మర్నాడు లచ్చయ్యగారు స్వయంగా కంపెనీ ఆఫీసుకి వొచ్చేశారు! "అబ్బాయ్, నీతో మాట్లాడాలి" అన్నారు.

"మాట్లాడండీ!" అన్నాడు తను.

"ఇక్కడెలాగ? బైటికిరా!"

"ఏమిటో, ఆఫీసురూంలో లేని సీక్రెసీ రోడ్డు మీదొస్తుందా? ఇంట్లో మొగుడున్నాడని సంత కెళ్ళి ఒట్టికట్టుకుందిట—

మేనేజర్నడిగి రోడ్డుమీద్దాకా వొచ్చాడు సూర్యం.

అయింది. అనుకున్నంతా అయింది. చప్పున అడిగేస్తాడు గాబోలు; పిల్లని పెళ్ళాడమని.

అంతకంటే చప్పున తేల్చెయ్యమంటాడు గాబోలు. దేవుడా, ఈ ఆంధ్ర కన్యల కేం గతి పట్టింది! వాళ్ళతోబాటు మాకూ—

'నిన్ను మా ఇంటికి తీసుకెళ్ళడం, మావాళ్ళకి పరిచయం చెయ్యడం, నీ లాడ్జికి నేను రావడం, మా యింటికి మారిపోమనడం ఇవి చూసి నువ్వు ఏమయినా అనుకున్నావా నాయనా?' అన్నాడాయన వొక్కి ఊగిన.

'చెప్పండి—' తనెందుకు ముందుమాట్లాడ్డం!

'చాలా పొరపాటు నాయనా! వృద్ధిలోకి రావాల్సిన వాడివి—వెంకట్నారాయణగారంత పెద్దలాయన కడుపున పుట్టిన వాడివి—అన్నిటికీమించి పాతికేళ్ళు వచ్చి నూటపాతిక రూపాయలు తెచ్చుకుంటున్న వాడివి—ఈ ఆలోచన నీకే కలిగిందా లేక యింకెవరన్నా చెప్పారా అబ్బాయీ!'

శివశివా! హరిహరి!

'నీకు మా అమ్మాయినిచ్చి పెళ్ళిచేద్దామన్న వుద్దేశంతో నిన్నింత పరిచయం చేసుకున్నా ననుకున్నావా? వెర్రినాయనా! ఎంత తప్పది!'

డామిట్! కథ అడ్డంగాతిరిగింది! ఏదో చెప్పి దాటుకోవాలి.

'ఛీఛీ!—నాకలాంటి వుద్దేశంలేదండీ! అసలు నేనలా అనుకోనేలేదు అలా అనుకోనేలేదు. అలా అనుకోడాని కింకా ఏక్కీ, మీరు...' అని గాభరా పడిపోయాడు సూర్యం.

'గాభరాపడకూ; తాపీగా ఆలోచించు! నేనిదే 'సెంట్' చేసి చాలా ఇదయ్యాను. నేనూ, బాగా బతుకుతున్నవాణ్ణి. అంత నీచానికి దిగుతానని ఎలా అనుకున్నావోయ్? అసలలాంటి వుద్దేశమే నాకున్నట్టయితే, మీ అమ్మగారున్నారు, మీ అన్నయ్య గారున్నారు; వార్ని సంప్రతించకుండా ఏదేనా చేసేటంతటి వెర్రి వాణ్ణి కాదునాయనా! చూడూ, నా వయస్సెంతుంటుంది!...?'

'యాభై' అని గొణుక్కున్నాడు సూర్యం.

'యాక్టింకాదు, యాక్టింగే అయినా! ఈ అయిదుళ్ళలోనూ నేను క్రమపద్ధతిలో చెయ్యాలి పొక్కపటి, ఒక్కటి! ఎప్పుడైనా యిలా— చూపించమనూ! అలాటిది నేను మీ రేటి అంత ముఖ్యమైన విషయాన్ని ఇలా వంకరగా నడిపిస్తానా! ఇలా కల్లోకూడా అనుకోను! తెలిసిందా?'

ఎవరనుకున్నారూ! ఆయన తనని అడ్డమైనవేళప్పుడూ ఇంటికి పిల్చుకోడమూ, కాఫీ టిఫిన్లూ యిచ్చేస్తూ ఉండడమూ, ఇంట్లో ఎదిగిన అమ్మాయుండడమూ చూసి ఆయన సిలాటి అభిప్రాయంతో ఉన్నాడని తను అనుకున్నాడూ? ఇంకా అనుకున్నాడో లేదు! ఇదేమిటీ తుపాను!.

ఏమయినాసరే అతన్నిహా రోడ్డుమీద మాటాడనివ్వకూడదు!

మొహం అదోలా పెట్టేసి సూర్యం, అతన్ని అసహ్యించుకుంటున్నట్టుగా (లేకపోతే ఆగేటట్టు లేదు!)—

'అయ్యా! మొన్నటివరకు మీ రెవరో నాకు తెలీదు తెలుసుకుందామని నేను ప్రయత్నమూ చెయ్యలేదు — ఇంతకీ మీ యింటికి నేను రెండుసార్లేకదా వొచ్చానూ! మీ అమ్మాయిని ఇప్పటిదాకా తలెత్తి చూడనైనా చూడలేదు. అలాటిది నేనీ వుద్దేశంతో వున్నానని మీరెలా అనుకున్నారు? — లేకపోతే మీకే వెధవ చెప్పాడు?—చెప్పండి వాణ్ణి డొక్క చీరేస్తాను!—' అన్నాడు.

'ఏమో. నేనీవుద్దేశంతో వున్నానని నువ్వనుకుంటున్నట్టు తెలిసింది. అది చాలా పొరపాటయినటువంటి అభిప్రాయం. అటువంటి అభిప్రాయంతో అయితేమట్టుకు నువ్వు మా యింటికి

రావద్దు, నేను మీయింటి దగ్గరికి రాను. 'స్నేహరీత్యా అయితేనే...' అని అర్ధాంతరంగానే వెళ్ళిపోయాడు.

దాంతో గొడవ వొదిలిందని సంతోషించాడు—అవును. ఇదో గొడవకిందే వుంది, ఈ మధ్య మరీ ఈరకంపేట ఎక్కువయిపోతేనూ, తనూ అలాటిదే ఇదనుకున్నాడు. ఎలాగో ఓలాగ పీడ విరగడైంది గదా అనుకున్నాడు.

కాని దాంతో వొదిలిందా?

ఈ గొడవయిన మూడోనాడు—

సుబ్బారావుని చూసి వొచ్చేస్తుంటే మళ్ళీ కాంతానికి దొరికిపోయాడు సూర్యం.

'ఏమండీ, మా యింటికిరావడం మానేశారూ?'

'ప్చ్! ఏంలేదూ.'

'వండి. మా నాన్నకి జరం, నిన్నటించీనూ—'

'ఓహో, అలాగునా?'

'అయితే లోపలికి రాదల్చుకోలేదా అండీ?'

'ప్చ్, ఎందుకురానూ, (నాకసలిలా రోడ్డుమీద మాట్లాడ్డమంటే చికాకూ.)'

చస్తాడేమిటి—రోడ్డుమీద నిలబెట్టి మొగాణ్ణి ఇంట్లోకి రారా అని అడుగుతూ వుంటేను—పైగా ఆడ్డుతీరిపోయిందిగా! అంతా స్నేహరీత్యాలే కదా!

కొట్నీను డాక్టరుదగ్గిరకి కుర్రాణ్ణి సైకిలమీదెక్కించి తీసుకెళ్ళి మందు పంపించాడు. బజారుకెళ్ళి బ్రెడ్డూ, బత్తాయికాయలూ పట్టుకుని తనే గాంధీనగరం మళ్ళీ వెళ్ళేడు.

అలా జ్వరం తగ్గేవరకూ రోజూ వెళ్ళేడు.

భోగట్టాలివి;—

వాళ్ళింట్లో ఎవరు చేసినా కాఫీ బాగుండదు.

కాంతం అనబడే ఈ అమ్మాయికి పెళ్ళేమో కాలేదు గాని అవొచ్చుట. ఎందుకంటే వీళ్ళకి బావొకడున్నాడు. అతను వీళ్ళ మేనత్త కొడుకేను అంతా అయిదేళ్ళక్రితం ఉద్యోగం కోసం బెంగుళూరు వెళ్ళిపోయి ఎందులోనో పని చేస్తున్నాట్ట. వాళ్ళమ్మా నాన్నా కూడా కాంతాన్నే చేసుకుంటారట (అదే, కోడలుగాను.) కాని ఆ కుర్రాడే (బావ) ఈ అయిదేళ్ళబట్టి రాజమండ్రి సంవత్సరానికోసారొచ్చి పదిహేనురోజు లుంటున్నా కాకినాడ ముచ్చటకేనా రాలేదుట.

అయినాసరే వాడు దీన్ని పెళ్ళాడుతాట్ట (వాడికి దీన్ని స్తారుట.)

ఆడుతాడు గాబోలు. ఆడినా ఆడక పోయినా సూర్యం ఆడక్కర్లేదన్న మాట.

(అంచేత లచ్చయ్యగారా ఉద్దేశంలో లేనన్నమాట)

కూతుళ్ళిద్దరూ కొడుకు లిద్దరకంటే పెద్దవాళ్ళు అయినా అందరూ మంచివాళ్ళు. వాళ్ళు "బొత్తిగా ఈ కాలపువాళ్ళు." వాళ్ళకి 'వాళ్ళమ్మకీ నాన్నకీ వున్న చాదస్తమూ, పీనాసితనమూ లేవు'

అందర్లోకి కాంతం తెలివితేటలయిందే గాక సిర్మోహ మాటంగా మాట్లాడుతుంది. దానికి చదువుతో సంబంధం లేకుండా లోకజ్ఞానం పెరిగిందట. కాంతం తనకంటే చిన్నదిగదా అని అండీ అనడం మానేస్తే ఓ పావుగంట చూసి తనూ నువ్వు నువ్వనడం మొదలెట్టింది.

ఇదీ ఒకందుకు మంచిదే ననుకున్నాడు సూర్యం కూడానూ.

పెళ్ళి గురించీ ఉద్యోగం గురించీ కాంతానికున్న అభిప్రాయాలు సూర్యం చాలా ఆసక్తితోటే విన్నాడు.

'మా బావా మేమూ చిన్నప్పు డెంతో ఇదిగా వుండే వాళ్ళమూ, పెద్దయ్యేక యేం వెలగబెడతాడో అనుకునేవాళ్ళం. వాళ్ళ నాన్నా అమ్మా మాత్రం? బియ్యేవో యమ్మేవో పేసై కాకినాడకే కలెక్టరయిపోతా డన్నంత మురిసిపోయీ వాళ్ళు. ఇంతా బెంగుళూరు వెళ్ళి అక్కడ మెకానిక్కుట. ఏం మెకానిక్కులో, మెడ్రాసూ, బెంగుళూరూ మెకానిక్కు పనంటే ఏదో పెద్ద ఉద్యోగం కాబోలనుకోడం—వాళ్ళు అక్కడ చేసేపని మేకులు ఊడదియ్యడం, స్క్రూలు త్రిప్పడమ్నూ. ఇక్కడ వీళ్ళు మావాడు మెకానిక్కంటే మావాడు ఫిట్టరనుకొని మురిసిపోడం. ఏడాది కోసారి ఏం వొస్తాడో వాళ్ళ దగ్గిరకి—మిగిలిన యాడాదిపొడుగుతా మని యార్డరేకాదు; ఉత్తరంముక్కైనా రాయడు. రాజమండ్రొస్తే గంజి గుంటలో పొర్లాడినట్టు ఇరకాటంగా వుంటుందిట. ఎప్పుడో పొర్లేడు కామోసని నేనంటే మా అత్త అదేమిటే అలా అంటావని నొచ్చుకుంది. మా అత్తకి మెకానిక్కంటె తెలీదనుకో—' అంది ఓసారి, పూర్తిగా చేతులూ తలా ఆడిస్తూనూ.

"అయితే నీకు మీ బావంటే ఇష్టంలేనప్పుడా మాట చెప్పరాదూ!" అన్నాడు సూర్యం సంగతి చూద్దామని—వాళ్ళ చెల్లెలూ పెద్దతమ్ముడూ వున్నా లక్ష్యపెట్టక.

అవును; ఒకవేళ కాంతమే తనని 'లా' చేస్తే? అదీ చూసుకోవాలి కదా, ఎట్నుంచేదొచ్చినా!

"ఎందుకిష్టంలేదూ? ఇష్టంలేదని పైకనడం ఎందుకు? అందువల్ల మరికొంత నోరు గండక, ఇహ అక్కణ్ణుంచీ ఎందు కిష్టంలేదో

ఏమిటో అన్నీ వొస్తాయి—ఎందుకొచ్చిన గొడవలే—ఇష్టానికేముంది— నాలుగురోజులు కలిసి మెలిస్తుంటే అదే వొస్తుంది ఇష్టం."

"సినిమాల్లో చేరిపో" అన్నాడు సూర్యం వొళ్ళుమండి.

"చేరడం మాటకేంగానీ, సినిమాకి వెడదాం పద్దూ! దిక్కు మాల్ని ఇల్లు ఎంతసేపూ తిన్నా కూచోనూ తిన్నా కూచోనూ. చెడ్డ ఇదిగా ఉంది!" అంటూ మిగిలిన అమ్ముణ్ణీకూడా వెంటబెట్టుకు వొచ్చింది.

మరోనాడు కంపెనీకి శలవయితే సాయింకాలం పూట రోడ్డు మీద తిరుగుతుంటే కనిపించి "అమ్మయ్య! మీ ఆఫీసుకి శలవని తెలియక అక్కడి కెళ్ళాను!—ఇవాళ నువ్వు మా కాలేజీకి రావలి సిందే! మా కాలేజీలో ఫంక్షనుంది. నేను పాడుతాను మి ద్దగాసి పద" అంటూ పట్టుకుంది. ఇద్దరు స్నేహితులు తనతో వున్నారని తనంటే 'వాళ్ళని కూడా రమ్మనూ! కాలేజీలో కుర్చీలు కరువా ఏం?" అంది.

కాంతం సినిమా పాటలు పాడింది. త్యాగరాజ కృతొకటీ జయదేవుడి అష్టపదొకటీ సినిమాల్లో వొస్తే అవి పాడింది. అవి పాడాక ప్రేక్షకుల్లోంచి 'రాకెన్ రోలు' పాటలన్నా పాడమని ఓట్లు వెళ్ళాయి. సూర్యం లేచొచ్చేడు.

ఇవాళ సాయంకాలం ఆఫీసుకే వొచ్చేసి తోచడంలేదంటే తనే సినిమాకి తీసికెళ్ళాడు.

● ● ●

కాంతం ఇంట్లోవుంటే ఒకలా వుంటుంది.

రోడ్డుమీదా, సినిమాలోనూ ఇంకోవాలా వుంటుంది.

అదే సూర్యానికి అర్థమవలేదు.

రెండిట్నీ క్రోడీకరించలేక పోయాడతను.

ఇంట్లోవుంటే—

సింపుల్‌గా ముద్దుగా మొహమాటంగా వుంటుంది. మరీ బలవంతం వొచ్చినప్పుడుగాని ఒళ్లు మండేటట్టు మాట్లాడదు.

ఎంత సేపూ ఇల్లు నీటుగా ఉంచడం, గోడలకి మంచి బొమ్మల కేలండర్లూ, గుమ్మాలకి రంగురంగు లేసులతెరలూ వేలు దగట్టడం, టేబిలు క్లాతు ముడతలువడకుండా సర్దటం — ఇవి మరిచిపోకుండా చేసేది.

బీరువాలో పుస్తకాలు అడ్డదిడ్డంగా వుండకూడదు. టేబిలు మీద పౌడరుడబ్బా స్నో సీసా, హెయిరాయిలు బాటిలూ ఉండొచ్చు గాని వాటి వాడుకవల్ల ఏ మాత్రం ధూళీ, ముద్దా మరకా ఏం వుండటానికి లేదు.

మంచినీళ్ళూ, కాఫీ, టిఫినూ ఇలాటి వెవరికయినా ఇస్తే చాలా ఒద్దికగా నీటుగా ముస్తాబుగా యివ్వడం.

ఇలాంటి గృహకృత్యాల్లో మెలకువలు చాలా యిష్టం సూర్యానికి. ఇంటిదగ్గిర అతనో అరగంట కూచుంటే ఆ అరగంటా అతను కాంతంలో ఈ అలంకార ప్రియత్వం గమనించేవాడు.

వీధిలోకెళ్తే—

తోవపొడుగునా విషయమనక, వయినమనక వాగుతుంది.

కనపడినవాళ్ళనల్లా వెక్కిరిస్తుంది. వొంకర్లు పెడుతుంది.

సమయ సందర్భానుసారంగా ఏవో చూపించి ఛలోక్తులు విసురుతుంది.

మొహమాటంలేకుండా అన్ని ప్రశ్నలూ అడుగుతుంది.

ఫ్రీగా కాఫీ హోటళ్ళకి వచ్చేస్తుంది ఒక్కర్తే అయినా సరే. నలుగురూ ఏమనుకుంటారో అన్న బెదురు లేనట్టుంటుంది. చూస్తే ఈ తరహా కూడా సూర్యాన్కిష్టమే, అతని కా భయం ఉన్నప్పటికినీ. కానీ అత నందుకే భయపడ్డాడు.

తనది కాసివస్తువు కాంతం రెండు రకాలుగా.

ఒకటి — వాళ్ళ నాన్న అలా ఉయిడియా పట్టుగొచ్చేడ్డన్ నడి రోడ్డుమీద తెగనీ చెప్పడం.

రెండు — వాళ్ళకి బావవ్వొండడం, అతన్ని కాంతం ఓపక్క వెక్కిరించినా ఇష్టపడ గలగడం — (కాంతం ఎవర్నయినా వెక్కిరించగలదు, తననికూడా...

తనది కానటువంటి ఈ వస్తువుని తను ఇష్టపడి ఎప్పటికీ ప్రయోజనం లేకపోగా ప్రమాదం—

ఓసారి అతను కుర్చీలో కూచుని ఏదో చదువుతూ కాంతంతో టి మాట్లాడుతున్నాడు; వాళ్ళనాన్న ఝూంమ్మని వీధిలోంచొచ్చి 'మాశావా! మీ బావ, రేపు ఇరవై ఒకటిని వస్తున్నాట్ట. ఈసారి కాకినాడా వస్తున్నాను మామయ్యా. కాంతం ఇంగిలీషు మాటాడక పోతే ఒప్పుగోనంటూ ఉత్తరం రాశాడు' అన్నాడు.

కాంతం టేబిలుమీద ఫ్లవరువేజులో కొత్తరకం కాయిత పూలు పెట్టేసి, ఇటు తిరిగి 'ఇరవై ఒకటా? ఇంకా పదిరోజులుందిగా' అంది.

ఆయన వినిపించుకోకుండా 'రాజమండ్రీ నించి సోమశేఖరం గారనీ, లెక్చరరుగారు వాళ్ళబ్బాయిని తీసుకొని రేపు మధ్యాహ్నం మూడింటికి వస్తార్టే!' అంటూ లోపుకి వెళ్ళాడు.

'వాళ్ళెవరు?' అన్నాడు సూర్యం.

'ఏమో!'

'పెళ్ళివారనుకుంటాను' అన్నాడు సూర్యం ఓ నిముషం వుండి.

ఇంతట్లో ఆయనొచ్చి 'ఆఁ. పెళ్ళివారే, సోమశేఖరంగారని రాజమండ్రి కాలేజీలో లెక్చరరుగారబ్బాయట; యూనివర్సిటీలో డాక్టరేటుకి చదువుతున్నాట్ట—' అన్నాడు ఉత్సాహంగా.

'చేసేయండి వేగిరం పెళ్ళి. ఇహ కాంతాన్నింట్లో ఉంచకూడదు. ఒళ్ళూ, మనసూ పూర్తిగా ఎదిగిపోయింది' అన్నాడు సూర్యం.

'నువ్వొకడివా ఏమిటి! మా నాన్నకి సాయం?' అంది కాంతం.

'ఏం పెద్దకబుర్లెందుకు, పెళ్ళాడ్డమెప్పటికీ తప్పదూ, ఆడపిల్లవిగనక! ఈడొచ్చిందగనక అసలే తప్పదూ. మంచి సంబంధం దొరికితే అంతకంటే తప్పమా. ఎన్నాళ్ళిలా అడివిలో సివంగిలా సరదాగా తిరుగుదామనుకుంటున్నావ్? కాకినాడ జనానికి మొహం మొత్తింది నీ తిరుగుడు. పెళ్ళాడి అత్తారింటికి పోకపోతే ఉప్పుతొట్లో తోసేస్తారు ఎవరో—' అని సూర్యం నవ్వాడు.

'చాల్లెద్దూ సరసం!' అని ఇంట్లోకి పోయింది కాంతం; క్రీగంటితో నవ్వుకుంటూనూ.

'మంచో చెడ్డో; చిన్నవాణ్ణి చెప్పేననుకోక, ఓ పదివేలు కట్నం పోతేపోయింది. బాగా చదువుకున్నవాడికే ఇచ్చి చెయ్యండి భూములున్నాయని చదువులేనివాడి చేతుల్లో పెట్టక! భూముల్ని నమ్మి జమీందార్లు ఏమయ్యారు?' అన్నాడు సూర్యం.

'అదే నేనూ ఆలోచిస్తున్నాను ఇప్పుడూ మా మేనల్లుడైనా, ఇంటరు రాజమండ్రీలోనే పేసయ్యాడు. బియ్యేకి ఎప్లయి చేశాడు.

సీతు ఎంతకీ రాకపోతే ఎందుకైనా మంచిదని ఏదో ఉద్యోగం పుచ్చుకుని మెడ్రాసు వెళ్ళేడు. మరి ఏ కారణంవల్లో, సీతు దొరికిందేగాదు. ఛస్, సీతు దొరక లేదంటూ ఇంటికేం వెడతానని అలా బెంగుళూరు వెళిపోయి అక్కడ ఏదో మెకానిక్సు చదివి ఇప్పుడు బెంగుళూర్లోనే సెటిలయి పోయాడు. వాడికేనా ఏం తక్కువలేదు. టూఫిఫ్టీ డ్రా చేస్తాడు. రాజమండ్రీలో వో మేడుంది. పాతికవేలు చేస్తుంది. వెనకా ముందూ ఇద్దరన్నదమ్ము లున్నా రనుకో—ఎవరుద్యోగాలు వాళ్ళు చేసుకుంటున్నారు."

"అయినా సరేనండీ—పిల్ల బ్రష్టమైనది, తెలిసుండీ, సరే విందీనూ వెనకటి మా కెలాగున్నా యిప్పుడు కులహీనమైనా సరే విద్యాహీన ముండకూడదు. అలాంటప్పుడు పై సమ్మంధమయినా సరే, ఆ యమ్మే పేసయి నతన్ని ఒదలకండి. ఎప్పటికయినా చూశారూ, ఇంటరింటరే, యమ్మె యమ్మేవే!"

"ఎంతమాటా! అందుకేగా, వాళ్ళొస్తానంటే రమ్మని రాసి పడేశానూ?"

• • •

మాట్లాడేశాడేగాని, సూర్యం తన్ని తాను సముదాయించుకో వలసి వచ్చింది.

మందలించుకోవలసి వచ్చింది.

మనసా, నేన్నీకు చాలా రోజుల్నించీ చెబుతున్న దేమిటీ, అని. వాళ్ళు నిన్ను ఆ లెక్కలోంచి ఎప్పుడో తీసేశారు, ప్రత్యేకించి ఆయన ఆదిసష్టానమూ, అమ్మాయి ఏకవచన ప్రయోగమూ, నిర్యోగమాటమూ చూసైనా బోధపర్చుకోని నిన్ను ఏమనాలీ అసలె అవును. వాళ్ళది ఏంపొరపాటు లేదు. వాళ్ళేమీ తప్పుదారితొక్కించ

లేదు. అందులో ఆయన తను తప్పుదారి పట్టిపోతూవుంటే మందలించాడు. కాని సూర్యానికి ఒక్కటి బోధపడలేదు.

బోధపడ్డం లేదని అతను బాధపడక్కర్లేదసలు. కాని అలా వుండలేకున్నాడు సూర్యం.

తను ఆ అమ్మాయిని పెళ్ళాడ్డానికి పనికిరాడా?

ఎందుకు పనికిరాడు?'

తను బి. యస్సీ. పాసయ్యాడు. నూటపాతిక రూపాయిలే ప్రస్తుతం కంపెనీ ఇస్తున్నా రేపు ఎక్కువివ్వడానికి చాన్సుంది. ఈ ట్రాన్స్‌పోర్టు కంపెనీ గవర్నమెంటు తీసుకుంటే గవర్నమెంటు ఉద్యోగమే అయిపోతుంది తనది. కాకపోయినా కంపెనీ వుద్యోగాలు అంత చచ్చిపోయిలేవు.

ఆస్తి లేకపోయినా అప్పులేదు. అన్నగారా, ఏదో లాయరు. తనకో కాణీ ఇవ్వవలసినవాడేగాని తన దగ్గిర తీసుకోవలసిన వాడు కాడు. తనకి పెద్ద చదువేదైనా చదువుకోమనీ, విశాఖపట్నంలో వున్న ఇంటి తాలూకు సగం ఎప్పుడు కావలిస్తే అప్పుడు ఎలాగ కావలిస్తే అలాగ ఇచ్చేస్తాననే అంటున్నాడు. తన వాటా అద్దె ఏ నెల కానెల పంపుతూనే ఉన్నాడు.

వంశ సంప్రదాయమా—లచ్చయ్యగారెరగనే ఎరుగుదురు!

అలాటి తనని ఈ లచ్చయ్యగారు వరుల లిష్టులో ఎందుకు చేర్చలేదు?

ఏమో!

ఆయన చాలా ఆస్తిపరుడా?

మాటల సందర్భంలో తనకి డెబ్బయి అయిదువేలు నగ

దుండనీ పొలంమీద ఏడాదికి పది గరిశలు వస్తాయని ఆయన సూచించాడు.

ఒస్తే?

ఇద్ద రాడపిల్లల పెళ్ళీ శుభ్రంగా చేశాక ఇద్దరు మొగపిల్లలూ బాగా చదువుకొని పంచుకుంటే ఇదేమంత పెద్దాస్తి కాదు.

పైగా లచ్చయ్యగారూ లచ్చమ్మగారూ ముసిలయి పోలేదు. వాళ్ళకింక పిల్లలు పుట్టరని గ్యారంటీ లేదు.

అయినప్పు డాయన ఆస్తిపరుణ్ణని అనుకోడం ఏమంత సమంజసం కాదు.

తనకి తల్లి అన్నగారూ వున్నారని లచ్చయ్యగారికి తెలునును.

సక్రమంగా వారిద్వారా తప్ప ఏ విధమైన సంబంధ బాంధవ్యాలూ నెరపనని ఆయన సూచించాడు. సూచించడ మేమిటి, ప్రకటించాడు, ఉద్ఘాటించాడు.

వాళ్ళని ఈయన అడగలేదు.

అడిగితే వాళ్ళు రాయనేరాద్దురు.

పోనీ, తనే, ఈయన్ని సంప్రదించమని వారికిరాస్తే?

అది వాళ్ళొప్పుకోరు.

అది కులాచారం కాదు.

మొగవాడు ప్రెయివేటుగా ఆడదాన్ని కాళ్ళా వేళ్ళాపడి నువ్వు నాకు కావాలి. నువ్వు లేందే బతకలేనంటూ అర్థమైన ప్రమాణాలు చెయ్యొచ్చును.

అది లోకాచారం.

కాని మా వాడికి మీ పిల్ల నివ్వండంటూ పల్లీకున అడగ కూడదు.

అది కులాచారంకాదు.

ఎలాగ?

ఎవరో ఎదురుగుండావస్తూ పలకరించినట్టుంది.

తలెత్తిచూశాడు. వేణుగోపాలస్వామి ఆలయం దాకా వచ్చాడు.

చేతులు రెండూ తెలియకుండా నమస్కారం చేశాయి.

వారిద్దరూ సత్యనారాయణగారూ కామేశ్వర్రావుగారున్నూ-శంద్రిగారితో 'లా' చదివేరట.

సత్యనారాయణగా రందుకున్నారు. "ఏమబ్బాయీ, కనిపించడంలేదూ. పని ఒత్తిడిగాఉందా?" అని—

"ఏం లేదండీ."

"మీ అన్నయ్యనించి ఉత్తరా లొస్తున్నాయా?"

"ఒస్తున్నాయండీ—"

"నీ కేవయినా పెళ్ళి సంబంధాలూ గట్రా చూస్తున్నాడా?"

"లేదండీ—"

"అందుకని—నువ్వే చూసుకుంటున్నా వన్నమాట!" అని ఆయన నవ్వాడు. గుండె కలుక్కుమంది.

"ఏం మాట్లాడవేం—నువ్వు లాలూచీల లచ్చయ్య కూతుర్ని చేసుకుంటావటగా?"

"లేదండి—"

'ఏమిటి లేదండీ—ఇంకా పెళ్ళి కాలేదనా దానర్థం?' అని చమత్కరించారు కామేశ్వర్రావుగారు.

'మొన్న మీరిద్దరూ కలిసి తిరుగుతూంటే పెళ్ళి అయిపోయిందనుకున్నాను. కాని ఇవాళ క్లబ్బులో తెలిసింది: ఇంకా పెళ్ళి కాలేదనీ, ఇంకా 'వూయింగు'లోనే వుందని.'

ఇంతవరకూ ఒచ్చిందన్నమాట.

పొరపాటే—

కాదు. కాకినాడంత సిటీలో ఒక్క మగాడూ ఒక్క ఆడదీ కలిసిన ఒక్కటే జంట; కలిసి తిరిగితే సముద్రంలో కాకిరెట్టలా గమనించే వారెవరని అనుకున్నాడు తను.

గమనించేవారు కాకినాడలోనే కాదు; కలకత్తాలోనూ గమనిస్తారు.

బహిరంగంగా తిరిగాడా తను కాంతంతో! నెలా పదిహేను రోజుల్లో నాలుగు సినిమాలూ, ఒక నాటకం, ఒక కాలేజీలో ఫంక్షనూ ఎన్నోసార్లు హొటలుకీ, ఇంకెన్నోసార్లు షికార్లకీ.

నిజంగా పెళ్ళాడినవాళ్ళే అలా తిరగరు.

అందులో ఆ కాంత-ఉందే-దాన్నేం చేస్తే పాపం?

పబ్లికు మెయిన్ రోడ్డుమీద సైకిలేసుకుపోతున్నా లక్ష్యపెట్టక—'ఏయ్ సూర్యం, నిన్నే!' అని స్పష్టంగా పిలుస్తుంది, ఆగే వరకూ విడిచిపెట్టదు.

ఛా! ఇహ ఆపాలి.

● ○ ●

మూడురోజులు సూర్యం గాంధీనగరం వెళ్ళలేదు.

నాలుగోనాడు కంపెనీకి శలవు ఇంట్లోనే ఉండిపోయాడు.

సాయంకాలం అరింటికి పోస్టు వచ్చింది. అది ఎక్స్‌ప్రెస్ డెలివరీ.

విప్పిచూస్తే దాన్నిండా ఆశ్చర్యం ఉంది.

తల్లిగారూ అన్నగారూ రాసిన ఉత్తరమది.

ఇక్కడ తను నడుపుతున్న 'నవప్రణయం' విశాఖపట్నం వెళ్ళింది.

జాగర్తగా వుండమని హెచ్చరిక.

ఈ లాయరు సత్యనారాయణగారే రాసి వుంటారు అన్న గార్కి—

ఈ లాయర్లున్నారే, వీళ్ళు...

ఊఁ—ఎందుకులే. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడు తుంది—

అన్నగారు లాయరు; తండ్రిగారు లాయరు.

కాయితం వెతుక్కుని వెంటనే జవాబు వ్రాశాడు. అదంతా పట్టిదే—అలాటి వేవీ నమ్మొద్దనీ—

చించేసి మళ్ళా రాశాడు. నిజమేగాని అదంతా ఒక ఫ్రెండ్లీ ఎఫయిర్ తప్ప అంతకు మించేమీ లేదనీ, ఎలాగయినా ఇహమీదట మానేస్తాననీ, ఇప్పటికే తగ్గించుకున్నాననీ—దీంట్లో సుమారుగా జరిగిందంతా రాశాడు. టూకీగా.

పెరట్లోకి బాత్‌రూమ్‌లోకి వెళ్లొచ్చేసరికి కుర్చీలో కాంతం కూచోవుంది.

'అరే!' అన్నాడు సూర్యం.

కాంతం లేచి మంచందగ్గర కెళ్ళి కూచుంది. సూర్యం తువాలుతో చేతులు తుడుచుకొని కూచున్నాడు కుర్చీలో.

'ఏం, ఇలా వచ్చావు కాంతం!'

'ఊరికెనే. ఏం, మా యింటికేవు రావటం మానేశావ్?'

'బావుంది. నీకోసం పెళ్ళికొడుకులొస్తూఉంటే నే నెందుకూ అడ్డు. పెళ్ళి కాస్తా చెడడానికా! వెనకటికి ఓ బావగారు బావ మరిదిని అడిగాట్ట నీకు జోరీగల జోగారావు తెలుసా అని; అఁ, నా అందుకు తెలీదు, అక్కయ్య పెళ్ళయ్యేవరకూ అక్కయ్యను పెళ్ళాడుతానని రోజూ మనింటికొచ్చేవాడు కదా, అన్నాట్ట మరిది.'

'కట్టిపెడుదూ, నీ ఇనపవిట్లూ—'

'కట్టి పెట్టాను. అసలు సంగతి చెప్పు. నువ్వెందుకొచ్చినట్టు, చీకటడ్డాది చాలా దూరం వెళ్ళాలినువ్వు. వేగిరం బయల్దేరు. నేను దిగబెట్టాలంటే కష్టం మళ్ళానూ'

'పోనీ నువ్వంత దిగబెట్టకపోతే రాత్రి కిక్కడేవుండి పొద్దుట వెళతాన్లెద్దూ.'

'అబ్బో, అబ్బో, చాలా జోరుగా వుందే కథ? అంత పనుందా?'

'అవునుగానీ—'

'కానీ—'

'నీ టేబిలుమీద ఉత్తరం చూశాను'

సూర్యం రెండుమూడు నిమిషాలు మాటాడలేదు. అతను మళ్ళా ఉత్తరం తీసి చదువుకున్నాడు. నిజానికి అందులో కాంతం చూడకూడదనిది ఏమీ లేదు.

'సరేలే...' అన్నాడు. 'అది ఒకందుకు మంచిదే. నేను నీతో చెప్పడం ఎలాగా అని ఇదవుతున్నాను.'

'నిజంగా నీ వుద్దేశం అంతేనా ?'

'నీతో నే నీ విషయం మాట్లాడలేను.'

'ఏం ?'

'మనమిద్దరం ఈ సంగతి ఇంతకి ముందు అనుకోందే ?'

'నిజమే అనుకో—కాని నువ్వు ఆలోచించకుండా ఈ విషయంలో మాట్లాడగలవని నాకూ తెలుసు. అంచేత దాగుడుమూతలు మానేయి. నే ఏ సంగతి తేల్చుకోడానికే వొచ్చాను, ఇప్పుడిలాగ నాన్చక, తేల్చు.'

'ఏమిటో నీ గొడవ. నన్నేమిటిలా వేపుకుతింటున్నా వివాళ ? మనం ఎప్పుడూ ఇలా కక్షగా మాట్లాడుకోలేదు.'

'స్సు ! నువ్వు అడ్డదిడ్డంగా మాట్లాడ్డం మానుతావా లేదా ?' కాంతం కన్నీళ్ళు తుడుచుకొంది.

సూర్యానికి తెలివొచ్చింది.

'ఏమిటి కాంతమూ ఇవాళ అలా వున్నావూ ?'

'ఏం లేదూ. నేను చెప్పలేక నే పోతున్నాను. నువ్వా మూడ్ చెడగొట్టుకొని ఇష్టానుసారం మాట్లాడుతావు. సరిగా చెప్పవు; సరిగ్గా అడగనియ్యవు. అడుగుదామని రావడం నాదే తెలివితక్కువ. నీచేత అడిగించి నేనే ఇలా మాట్లాడితే ?'

రెండు నిమిషాలు సూర్యం ఆలోచనలో పడ్డాడు.

అవును. కాంతం తనని ఈ ముఖ్య విషయం అడుగుదామనుకొంది.

తన జవాబు తనకి వుందిగా.

'నువ్వు నన్ను పెళ్ళాడుదా మనుకున్నావా సూర్యం?'

'నేనేం చెప్పగల్ను? కొన్ని పరిస్థితుల్లో అయితే అనుకుందు నేమో. ఇప్పుడు అలా ఏం అనుకోడం లేదు.'

'ఏం?'

'ఏమంటే?—ఏం లేదన్నమాటే—మీ నాన్న నడిరోడ్డు మీద నిలబడి నా కూతుర్ని పెళ్ళాడే వుద్దేశం వుంటే మా యింటికే రావొద్దన్నాడు—రెండోది ఏమిటంటే—'

'ఆగావేం?'

'—ఏముంది—నీకూ ఒక బావ వున్నాడనీ అతన్ని నీకూ నిన్ను అతనికీ జతచేసి అంటున్నారనీ, తెలిసిందిగా? ఇహ నేను గూడా నిన్ను పెళ్ళాడుదా మనుకోడం ఎందుకూ? పైగా—ఇంకో విశేషం ఏమిటంటే నేను ఎదర తిరుగుతూ వుండీ మీ బావా వుండీ మీ నాన్న పై సంబంధాలు వెతకడం మానుకోడం లేదు; ఇహ నా కెందుకూ అనుమానం?'

'నా కివాళే తెలిసింది—మా నాన్న నిన్ను దగా చేశాడు. ఆయనే మనుకున్నాడంటే—దిక్కుమాల్ని పాకులాట!—మనిద్దర్నీ ఫ్రీగా తిరగనిచ్చాడు. మనం ఎప్పుడూ అనుకోకపోయినా మనం బాగానే స్నేహం చేసుకున్నాం. నీ అంతట నువ్వే మీ వాళ్ళద్వారా ప్రయత్నం చేస్తావనుకొని మొదట్లో చెప్పకుండా నిన్ను దగాచేశాడు!'

'ఊఁ; నేనే ప్రయత్నంచేస్తే?'

'ఏముంది, మర్యాదగా కట్నం ఎగ్గొడతాడూ!'

'ఓస్, ఇంతేగద! నాకసలు కట్నం పుచ్చుకోవాలనే లేదు.'

'నీకు పుచ్చుకుంటానని లేకపోతే సరా? నాకు శాస్త్రా మనుంది. డబ్బుశాస్త్రే పనికిరాదని నువ్వా అనవు.'

"లాభం లేదు. కట్టిపెట్టు. డబ్బుగురించి కూడా నీకు చాలా ఘోరమైన అయిడియాలున్నాయి. ఈ పరిస్థితుల్లో మనం కనీసం డబ్బుగురించైనా ఇంతకంటె మాట్లాడకపోడం మంచిది."

"మాట్లాడెయ్యటం అంతకంటే మంచిదీ. డబ్బు శాశ్వతమా అనీ, ఇవాళవుంటే రేపు వుండదనీ, ఏదో చాలా తెలిగ్గా మాట్లాడతారు కొందరు అలాటి ఘోరమైన అయిడియాలు చూస్తే నాకూ చిరాకేనూ. ఇంతకీ పదివేలు కట్నంసే తెస్తే ఎదర పదివేలూపోసి నువ్వు నాకు బంగారం నగలు దిగెయ్య అక్కర్లేదు, నే నలాటివి మొయ్యాలేను. ఇహ లేకుండావుండడ మంటావా, డబ్బు లక్షా యాభైవేలు నాన్న దగ్గరే వుండిపోవడం నా కంతకంటే యిష్టంలేదు. తెలివున్నవాళ్ళెవరైనా యీపరిస్థితుల్లో నాన్న డబ్బుని సక్రమంగా ఉపయోగించుకుంటారు. నువ్వుమాత్రం ఎల్లకాలం ఇలా కంపెనీలో గుమస్తాగా ఉండిపోదామని అనుకుంటున్నావో లేదో నాకు తెలీదూ? పదునైనమామగారొస్తే యం, బి. బి. యస్. చదువుతానని నువ్వు నాన్నతో అనలేదూ?"

"ఏమో అదంతా నే ననుకోలేదు. నిన్ను నాకిచ్చి పెళ్ళి చేసే వుద్దేశంలేదని మీ నాన్న ధ-కామీద దెబ్బకొట్టి చెబితేనే!— అందుకేగా, నిన్నుగురించి నేను ఆలోచించడమూ మానుకున్నానూ!"

"మానుకుంటే మళ్ళీ జ్ఞాపకం తెచ్చుకోవచ్చుగాని – నాన్న ఉద్దేశం యిదేనని ఇవాళ అయనే అమ్మతో చెబుతున్నాడు నా ఉద్దేశం ఏమిటంటే, యిలా నిన్నూ, నన్ను ఫూల్స్ చేసి ఆయన తన కీ వుద్దేశం లేదంటూనే నన్ను దగాచేశాడే, యిది నీ కెలా అనిపిస్తోందో అని. వ్యవహారం కోసం మా నాన్న ఎలాటి మోసం చెయ్యడానికైనా వెనక తియ్యడు. బంధుత్వం కలుపుకో దల్చిన నిన్ను కూడా మోసం చేస్తున్నాడే అని నా బాధ. మా నాన్న చేసే అవకతవక పన్లన్నిటికీ నేను జవాబుదారీ కాదు గానీ, ఇంతకంటే వీధిని పడటం నా కిష్టంలేదు. నువ్వు వొద్దూ అంటే ఆయన్ని రేపు విశాఖపట్నం వెళ్ళొద్దనే చెప్తాను."

"ఏమో ఇందులో దగా ఏమిటో నా కర్థం కాలేదు. ఓ విధంగా ఆయన మనకి ప్రేమించుకునే అవకాశం యిచ్చాడంటా న్నేను. మనం ఒకళ్ళ నొకళ్ళు 'పెళ్ళి' అనే బహుమానం లేకుండా ఏ మాత్రం ఆకర్షించుకుంటామో చూద్దామనీ, అవసరమైతే ఆ బహుమానం అప్పుడే యివ్వొచ్చనీ మీ నాన్న యీ ప్లాను వేశాడు. మనం చాలా బాగా ఆకర్షించుకొని 'పెళ్ళి' వుండదను కొని ఎవళ్ళ లిమిట్సులో వాళ్ళున్నాం. ఫస్టుగా వుంది; నాకు నచ్చింది సుమా" అన్నాడు సూర్యం.

కాంతం తలొంచేస్తోంది అప్పుడే.

సూర్యం లేచి మంచం దగ్గరకు వెళ్తూ "ఇంతకీ నీ మాటే చెప్పావుకావు. నీకు మీ బావంటే ఇష్టమన్నావూ ?" అన్నాడు.

"ఆఁ బావా లేదు బండలూ లేదు వాడెప్పుడో ఏ అరవదాన్నో కన్నడదాన్నో ఇద్దరు ముగ్గురు పిల్లల్తో తీసుకొస్తాడు. అంతవరకూ వస్తున్నాడని వదంతి—అయితే నే వెళ్తా, తెలిపోయిందిగా !"

"ఉండు. రాత్రికి ఇక్కడే వుందామనొచ్చి నట్టున్నావ్‌ పొద్దుటే దిగబెడతాను."

